## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం - ఎస్ఐ పి నాని


- మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ఫ్లెక్సీల ఏర్పాటు.
- ప్రమాద రహిత మండలంగా తీర్చి దిద్దుతాము.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 18.**రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అవగాహన కార్యక్రమాలు మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు ఎస్ఐ పి నాని తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ఫ్లెక్సీలను పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేసి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు మండలంలోని కీలక ప్రాంతాలైన బస్టాప్ వద్ద, పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద భారీ ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ముఖ్యంగా బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా ప్రయాణికులకు, వాహనదారులకు అతివేగం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాద రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

## ఆక్స్‌ఫర్డ్, ఎల్ఎస్ఈల్లో శ్రీకాకుళం యువకుడికి చోటు

- ప్రపంచ స్థాయి వర్సిటీల నుంచి అరుదైన ఆహ్వానం..
- 'అభి చంద్ర కార్తీక్' అరుదైన ఘనత



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం, ఫిబ్రవరి 18:** జిల్లా యువత మేధస్సు ప్రపంచ స్థాయిలో మరోసారి మెరిసింది. ప్రతిష్ఠాత్మకమైన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో పాటు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఒకేసారి ప్రవేశం సాధించిన అభి చంద్ర కార్తీక్. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో 'ఎంఫిల్ డెవలప్‌మెంట్ స్టడీస్ (ఎకనామిక్స్)' చదివేందుకు ఆయనకు అవకాశం లభించింది. మన జిల్లా నుంచి కింగ్స్ కాలేజ్ లండన్, ఎల్ఎస్ఈ, ఆక్స్‌ఫర్డ్ వంటి మూడు అత్యున్నత విశ్వవిద్యాలయాలకు ఎంపికైన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు నెలకొల్పారు.

జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త (డిసిహెచ్ఎస్) నూర్తి కళ్యాణ్ బాబు కుమారుడు అభి చంద్ర కార్తిక్ కాగా రెండు ప్రతిష్ట యూనివర్సిటిలలో ప్రెవేశం సాదించి ప్రతిభకు నిలువుటద్దంగా నిలిచాడు. అభి చంద్ర కార్తీక్ స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్లో విద్యాభ్యాసం చేసాడు, చిన్నప్పటి నుంచే చదువులో చురుగ్గా ఉండడమే కాకుండా నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ స్కాలర్‌గా తన మేధస్సును నిరూపించుకున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో ఫిలాసఫీ, పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ విభాగంలో ఫస్ట్ క్లాస్‌లో పట్టా పొందారు. అనంతర కాలంలో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, కింగ్స్ కాలేజ్ లండన్ సంయుక్తంగా నిర్వహించిన 'ఎంగెల్స్‌బర్గ్ అప్లైడ్ హిస్టరీ ఫెలోషిప్' కు కూడా ఆయన ఎంపికయ్యారు.

విద్యతో పాటు సామాజిక అంశాల్లో తనదైన ముద్ర వేసిన అభి చంద్ర కార్తీక్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు వద్ద 'పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్' ఇంటర్న్‌గా కూడా పనిచేశారు. జిల్లాకు చెందిన యువకుడు సాధించిన ఈ అంతర్జాతీయ విజయంపై జిల్లావ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సిపిఎం మండల కార్యదర్శి గాలికొండ ఎంపిటిసి బుజ్జి బాబు డిమాండ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఫిబ్రవరి 18:** ప్రభుత్వం రంగ సంస్థ అయిన జిసిసి కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి, గాలి కొండ ఎంపిటిసి బుజ్జి బాబు డిమాండ్ చేశారు. గత ఏడాది ఆర్గానిక్ కాఫీని కిలోకు రూ.330 చొప్పున కొనుగోలు చేసిన జిసిసి, ఈ ఏడాది ముందుగానే కిలోకు రూ.270 ధర ప్రకటించిందని తెలిపారు.అయితే జిసిసి ప్రకటించిన ధరకు సకాలంలో కొనుగోలు చేపట్టకపోవడంతో దళారులు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రారంభంలో కిలోకు రూ.250 చొప్పున కొనుగోలు చేసిన దళారులు, ప్రస్తుతం రేటు తగ్గిందని చెప్పి రూ.220కు మించి కొనడం లేదని చెప్పారు.దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్రెల పంచాయతీ పరిధిలోని రాళ్లగెడ్డ, కొంద్రుపల్లి, చితలవాడ, కొండపల్లి, అస్సంపల్లి, గిల్లగొంది, రాశకోట, కొత్తూరు తదితర గ్రామాలకు చెందిన కాఫీ రైతులతో నిర్వహించిన సమావేశంలో బుజ్జి బాబు మాట్లాడారు.మండలంలోని అన్ని పంచాయతీల్లో జిసిసి తక్షణమే కాఫీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రకటించిన గిట్టుబాటు ధరకు వేగంగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు గెమ్మెలి పరమేశ్వరావు, అలాగే వివిధ గ్రామాలకు చెందిన కాఫీ రైతులు చిన్నయ్య, వండలం రామారావు, బోడయ్య పడాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పొందూరు. పిబ్రవరి 18:** మహా శివరాత్రి వేడుకలలో బాగంగా పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో శ్రీ సుందర మల్లిఖార్జున స్వామివారి 83 వ వార్షికోత్సవం మూడు రోజుల పాటు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డి పోటీలు నిర్వహించగా మూడు రోజుల పాటు ఉత్సహంగా సాగాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 25 జట్లు పాల్గొనగా, ప్రదమ స్థానాన్ని ఉద్దానం వారియర్స్ జట్టు కైవసం చేసుకోగా, ద్వీతియ స్థానంలో సింగుపురం జట్టు నిలిచింది. మూడు, నాలుగు స్థానాలలో పొందూరు, పాలకొండ జట్లు నిలిచాయి. ఈ పోటీలలో గెలుపొందిన జట్లను ప్రముఖ వైద్యులు డా. దానేటి శ్రీదర్ అభినందలు తెలిపుతూ జట్టు సభ్యులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రైజ్ మనితో పాటు షీల్డ్ లను అందించారు. ఈ పోటీలను జిల్లా కబడ్డి అసోసియన్ సభ్యులు సాదు శ్రీనివాసరావు, మెట్ట తిరుపతిరావు, రమేష్ ఆద్వర్యంలో జరిగగా మ్యాచ్ అంపెయ్యర్లుగా పైడి అన్నాజి, స్వామ్ లు వ్యవహరించారు. పై మూడు రోజులు ఉత్సవాలను, ఉత్సవ కమిటి సభ్యులు బొడ్డేపల్లి గంగాధర్, మాజీ ఎంపిటిసి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ బొడ్డేపల్లి లక్ష్మీ, ఎంపిటిసి కూన చిన్నమ్మడు ఘనంగా నిర్వహించారు.

# పర్యాటక అభివృద్ధిలో వేగం పెంచాలి..



జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**ముస్తాబు గ్రామాలను 'ఎక్స్పీరియన్స్ సెంటర్లు'గా మార్చే యోచన**

**ప్రతి పర్యాటక కేంద్రం నుండి నెలకు ₹10 లక్షల ఆదాయమే లక్ష్యం**

**తక్కువ నిధులతో వినూత్న పర్యాటక ఆకర్షణలకు రూపకల్పన**

**స్టాఫ్ రిపోర్డర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 18 :** జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలని, అధికారులు పూర్తి చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశించారు. పర్యాటక రంగం ద్వారా జిల్లా ఆదాయాన్ని పెంచడంతో పాటు, పర్యాటకులకు మరుపురాని అనుభూతిని అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని ముస్తాబు గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడమే కాకుండా, వాటిని 'ఎక్స్పీరియన్స్ సెంటర్స్' (అనుభవ కేంద్రాలు) గా మార్చాలని యోచిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని, ఆ దిశగా సబ్ కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పర్యాటక కేంద్రం నుండి నెలకు కనీసం ₹10 లక్షల ఆదాయం ( లాభాలు ) వచ్చేలా వినూత్న ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించేలా సృజనాత్మక ఆలోచనలు చేయాలని అధికారులను కోరారు. మెట్టుగూడను లక్షలాది మంది సందర్శిస్తున్న దృష్ట్యా, అక్కడ తక్షణమే మౌలిక వసతులను మెరుగుపరచాలని ఆదేశించారు. సీతంపేటలోని ఎన్.టి.ఆర్ పార్కులో డీఆర్డిఏ, జీసీసీ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా అద్దె రూపంలో ఆదాయం సమకూర్చుకోవాలని తెలిపారు. పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం ప్రాంతాల్లో కూడా పర్యాటక ఆకర్షణలను విస్తరించాలని కలెక్టర్ సూచించారు. గుమ్మలక్ష్మీపురంలో కొత్త రిసార్ట్ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని ఆదేశించారు. హిల్ టాప్ ప్రాంతాల్లో స్కైవ్యూ, ట్రెక్కింగ్, గిరిప్రదిక్షణ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అడాలి ప్రాంతంలో పారాగ్లైడింగ్ వంటి సాహస క్రీడల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను కోరారు. జిల్లాలో పర్యాటక రంగం గతంలో కంటే మెరుగ్గా అభివృద్ధి చెందుతోందని, అధికారులు మరింత అంకితభావంతో పనిచేసి పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అధికారులకు కేటాయించిన పర్యాటకాభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తికావాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలి



డాక్టర్ కందుల నాగరాజు

**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 18:**ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి, సాటి వారికి సహాయం చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.

32 వ వార్డు పకోడీ సందు ప్రాంతంలో నవ వధువు అనూషకు బంగారు తాళిబొట్టు, పట్టుచీర, పసుపు కుంకుమలను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల నుంచి కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

వార్డు పరిధిలోనే కాకుండా నియోజకవర్గ పరిధిలో కూడా ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందు ఉంటూ వారికి తన పరిధి మేరకు సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు.

నిరుపేద విద్యార్థులకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, గర్భిణీ స్త్రీలకు తన వంతు సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భవిష్యత్తులో కూడా తన సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాలివాహన,

యాదగిరి శ్రీను, సిపిఐ బుజ్జి ,అప్పారావు , శ్రీదేవి, కోదండమ్మా , జానకీ, సీత,ఉమా, హేమ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు సమిద స్వచ్ఛంద సంస్థ న్యూట్రిషన్ ఫుడ్ మరియు విద్యా సామాగ్రి పంపిణీ

- స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో




**అనంతగిరి పెన్ పవర్ ఫిబ్రవరి 18.** అనంతగిరి మండలం మర్దగూడ, లక్ష్మీపురం, బీసుపురం, కపటివలస, మువ్వంవలస, డెక్కపురం, డముకు పలు గ్రామాలు సుమారు 360మంది పేద పిల్లలకు దాతల సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ పుస్తకము, మరియు పెన్నులు, పెన్సిల్లు ఇతర సామాగ్రి తో పాటు పిల్లలకు పౌష్టికాహారం లో భాగంగా గుడ్డే బిస్కెట్లు, వేరుశన చెక్కిలు, పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సమిద స్వచ్ఛంద కార్యదర్శి డి. వీరభద్రరావు పాల్గొని పిల్లలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని తెలియజేశారు. అదే విధంగా ఆహార పదార్ధములపై మూతలు ఉండే విధంగా చూడాలని, మరగి కాచిన నీటిని మంచినీరుగా తీసుకోవాలని, చేతులను శుభ్రం చేసుకోవాలని, గోర్లు పెంచకుండా ఎప్పటికప్పుడు కత్తిరించు కోవాలని తెలియజేశారు ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో పోషకాలు లోపించ కుండా చూసుకోవాలని, పిల్లల మానసిక ఎదుగుదల మరియు శారీరక ఎదుగుదల మనం తీసుకునే పౌష్టికాహారం పై ఆధార పడుతుందని తెలియజేశారు. ఈనాటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం ద్వారా పిల్లలను చైతన్య పరిచారు. అనంతరం పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై ఉపాధ్యాయులు పిల్లలకు నిత్యం అవగాహన కల్పించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సమిధ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయిన దీసరి బుద్ధరాజు మరియు సిబ్బంది దేము డమ్మ, జన్ని సింహాద్రి, స్వాభి అప్పలరాజు అశ్విని, నాగేశ్వరరావు, చిన్ని తదితరులు పాల్గొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్డు, సచివాలయ కమిటీలను త్వరగా పూర్తి చేయాలి



**విశాఖ ఉత్తర పెన్ పవర్ ఫిబ్రవరి 18:**విశాఖపట్నంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా వార్డు మరియు సచివాలయ అనుబంధ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు నాయకులతో చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న వార్డు మరియు సచివాలయ స్థాయి పార్టీ కమిటీలను పూర్తిచేయాలని సూచించారు. వార్డు సచివాలయ స్థాయిలో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ భర్కత్ అలీ, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, వార్డు పరిశీలకుడు యడ్ల శ్రీనివాసరెడ్డి, వార్డు నాయకులు షేక్ బాబ్జి, రామలక్ష్మి, మరే ఝాన్సీ, సుశీల రామారావు, పాత్రుడు, హనుమంతు, ఆన్సర్ వల్లీ, బాలాజీ, నబీ, సంపత్, నజీర్, సూర్య, భాను, స్వప్న, రాధా, భార్గవ్, సత్యరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎంయేజేజేబీవై కింద రూ.2 లక్షల బీమా చెక్కు పంపిణీ




**పద్మనాభం,పెన్ పవర్, ఫిబ్రవరి 18 :**పద్మనాభం మండలంలోని కృష్ణాపురం గ్రామాని కి చెందిన గాడు అప్పన్న కుటుంబానికి ప్రధా నమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు.

గాడు అప్పన్న పద్మనాభంలో ఉన్న శాఖలో సేవింగ్స్ ఖాతా ప్రారంభించి, వార్షికంగా రూ.436 ప్రీమియంతో పీఎంయేజేజేబీవై పథకంలో చేరా రు. ఇటీవల ఆయన సహజ మరణం చెంద డంతో, నామినీగా నమోదైన ఆయన భార్య గాడు లక్ష్మికి బీమా మొత్తం రూ.2 లక్షల చెక్కు ను స్థానిక శాఖ మేనేజర్ జె. రామకుమార్ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ అకౌంటెంట్ కె. గుణశేఖర్, క్యాషియర్ ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, తక్కువ ప్రీమియంతో అమలు అవుతున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కుటుంబా లకు ఆర్థిక భద్రత కల్పించే ముఖ్యమైన సామా జిక భద్రతా పథకమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు.

## అంతర్జాతీయ యుద్ధ నౌకల వేడుకలు తిలకించిన బి.వి.రామ్



**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 18:**అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్–2026) మిలన్ వేడుకల్లో భాగంగా తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సిటీ పరేడ్ లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కుటుంబ సభ్యులతో బుధవారం సాయంత్రం రామకృష్ణ బీచ్ లో తిలకించారు.

## ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం

కమిటీలను త్వరగా పూర్తి చేయాలి కె.కె. రాజు పిలుపు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :**విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎం ప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించబడింది. ఈ స మావేశానికి జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు ము ఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేశారు.జిల్లా ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షుడు చుక్క పైడిరాజు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, వార్డు మరియు సచివాలయ స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని కె.కె. రాజు పి లుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతా లను ప్రజల్లోకి తీసుకెళ్లి, వార్డు సచివాలయ స్థాయిలో పార్టీని మరింత బలపర్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.పార్టీ కార్య క్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే, కమిటీల నిర్మాణం సక్రమంగా పూర్తి కావడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతి సభ్యుడు బాధ్యతతో వ్యవహరించి, ప్రజల సమస్యలపై స్పందిస్తూ పార్టీ ప్రతిష్ఠను పెంపొం దించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు దేవరకొండ మా ర్కండేయులు, జిల్లా కమిటీ సభ్యులు రాఘ వులు, లోకనాథం, జగజీవన్ రావు, చుక్క అప్ప లస్వామి, చుక్క అప్పారావు, రోజా కుమారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశం ఉత్సాహభరితంగా సాగి, పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ ముగిసింది.

# ఐటీడీఏ అభివృద్ధిపై దృష్టి సారించాలి.

- రెగ్యులర్ పిఓ ను నియమించాలి
- గిరిజన విద్యార్థుల మరణాలను నివారించాలి
- ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించాలి.
- ఐటిడిఏ నిధులు గిరిజనుల కోసమే ఖర్చు చేయాలి
- డోలి కష్టాలు పోయేలా రోడ్డు నిర్మించాలి.
- మళ్లించిన నిధులపై దర్యాప్తు నిర్వహించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 18 పెన్ పవర్.** కూటమి ప్రభుత్వం పార్వతిపురం ఐటిడిఏ అభివృద్ధిపై దృష్టి సారించాలని భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు,లీగల్ సెల్ అధ్యక్షులు కోలా కిరణ్ కుమార్,ఓబీసీ అధ్యక్షులు సిరిసిపల్లి సాయి శ్రీనివాస్,యువజన నాయకులు గొర్లి ధనుంజయ తదితరులు తమ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం ఐటీడీఏ పాలన మసకబారుతోందని ఆరోపించారు.కొంతకాలంగా రెగ్యులర్ పిఓ లేకపోవడంతో ఐటీడీఏ పాలన కరువవుతోందన్నారు.గిరిజన విద్యార్థుల మరణాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు.గత ఐదేళ్లుగా పాలకవర్గ సమావేశాలు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు.తక్షణమే పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించి గిరిజన సమస్యలపై చర్చించాలన్నారు.గిరిజన అభివృద్ధికి చక్కని ప్రణాళికలు రచించాలన్నారు.ఐటీడీఏ నిధులు వేరే మార్గాలకు మళ్లించకుండా గిరిజన సంక్షేమం కోసమే వినియోగించాలన్నారు.గిరిజన సంక్షేమానికి వినియోగించాల్సిన కోట్లాది రూపాయల ఐటీడీఏ నిధులు వేరే వాటికి మళ్లించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.తక్షణమే దానిపై దర్యాప్తు నిర్వహించాలన్నారు.రానున్న వ్యాసంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనులకు విద్య,వైద్యం,వ్యవసాయం సహాయం చక్కగా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.వసతి గృహాలలో,ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం వచ్చాక ఐటిడిఏ ద్వారా గిరిజన పాలనపై అధికారులు పాలకులు,శీతకన్ను వేశారని ఆరోపించారు.

## దొన్నుదొర చేతుల మీదుగా జీ.ఏం.అర్. ఫర్నిచర్ షాప్ ప్రారంభం.



**అరకులోయ పెన్ పవర్ 18**:గుజ్జెల మాణిక్యం, రత్నం దంపతులకు చెందిన జీ.ఏం. అర్ ఫర్నిచర్ షాప్ ను తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాస్ బాబు సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. దొన్ను దొర మాట్లాడుతూ మాణిక్యం రత్నం దంపతులు వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెంది పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మంచి మనసున్న మాణిక్యం లాంటి వ్యక్తులు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందితే ఖచ్చితంగా తనకు అవకాశం ఉన్నంత మేరకు పేదవారికి తన దగ్గర ఉపాధి కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. ఆయన వ్యాపారంగం రంగానికి సంబంధించి ఫర్నిచర్ షాప్ ప్రారంభోత్సవంలో తనను ఆహ్వానించినందుకు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు వ్యాపార రంగంలో మంచి అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పాడి చందు, టీడీపీ మండలం ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, పంచాయతీ అధ్యక్షులు బోయి దామోదర్, నియోజకవర్గం ర్ సెల్ అధ్యక్షులు బురిడీ కొములు నాయుడు, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, మాజీ ఎంపీటీసీ వంతల వెంకట్ రావు, టీడీపీ నాయకులు కిల్లో శ్యామ్, క్లస్టర్ ఇంచార్జి కొర్రా నాగరాజు, సిరిగాం పంచాయతీ అధ్యక్షులు పూజారి మాణిక్యం, కిల్లో బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ కొర్రా శేఖర్ టీడీపీ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన...!

ప్రజలతో మాట్లాడుతున్న కొయ్యూరు సీఐ శ్రీనివాస్ ఎస్సై కిషోర్ వర్మ



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 18:** రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కొయ్యూరు సీఐ శ్రీనివాస్ ఎస్ ఐ కిషోర్ వర్మ. బుధవారం మండలంలోని చింతలపూడి గ్రామంలో ప్రజలతో సమావేశమైన సీఐ,ఎస్ఐలు... ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడుతూ... రోడ్డు భద్రత కోసం గ్రామస్తులంతా సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు సూచనలు సలహాలు అందించారు తప్పనిసరిగా రోడ్డు భద్రత హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. మహిళలపై నేరాలు చట్టపరమైన రక్షణలు, గంజాయి రవాణా దాని వలన కలిగే అనర్థాలు గురించి వారికి వివరించారు, నాటు సారా తయారీ విక్రయాలు రవాణా వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు గురించి వివరించారు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గ్రామంలో చేబడితే తమకు తెలియపరచాలని ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు.

# గిరిజన వికాస ఆధ్వర్యంలో యువతకు శిక్షణ



ప్రభుత్వ పథకాలు, చట్టాలపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఫిబ్రవరి 18**:గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చింతపల్లిలో మండల కేంద్రంలో గిరిజన యువతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాతోట ఎఫ్‌పిఓ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.పాడేరు ఐటిడిఎ పీఎంయూ పర్యవేక్షకులు రాంగోపాల్, రిసోర్స్ పర్సన్ గంజివరపు శ్రీనివాస్ గిరిజన సంక్షేమ చట్టాలు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలపై వివరించారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం కావాలంటే అవసరమైన ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, వాటిని ఎప్పటికప్పుడు నవీకరించుకోవడంలో గ్రామాల యువత సహకరించాలని సూచించారు. పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు, 'మన మిత్ర' వాట్సాప్ వినియోగంపై ఉదాహరణలతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన యువత ప్రభుత్వ పథకాలు, చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రతి గిరిజన కుటుంబం ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐటిడిఏ పీఎంయూ ప్రతినిధి రాజేష్, డిజిటల్ గ్రీన్ ఇండియా ప్రతినిధి ఫణికుమార్, మాతోట సీఈఓ వి. చిన్నారావు, గిరిజన వికాస్ ప్రతినిధులు కే. రమ్య, ఎం. యమున, లత, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి సుమారు వంద మంది గిరిజన యువతీ, యువకులు హాజరయ్యారు.

# శ్మశాన దారి కోసం మూడో రోజు వినూత్న నిరసన





- నల్ల రిబ్బన్లతో ర్యాలీ వంటావార్పు,
- రిలే నిరాహార దీక్షతో ఆందోళన తీవ్రతరం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :**జీవీఎంసీ పరిధి 15 వ వార్డులో శ్మశాన వాటి కకు దారి కల్పిం చాలని కోరుతూ గ్రామస్తులు చేపట్టిన నిరసన కార్యక్రమం మూడో రోజుకు చేరుకుంది. కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం, పాత వెం కోజీపాలెం సీతారామ సేవా సంఘం, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో బుధ వారం వినూత్న రీతిలో ఆందోళన నిర్వహించా రు.మొదట గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, పెద్దలు కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం వంటావార్పు కార్యక్రమం నిర్వ హించి, పాల్గొన్న వారందరికీ భోజనాలు వ డ్డించారు. తరువాత నల్ల రిబ్బన్లు ధరించి కొత్త వెంకోజీపాలెం జాతీయ రహదారి నుంచి హెచ్‌బి కాలనీ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, తమ పూర్వీకుల నుంచి వినియోగిస్తున్న శ్మశాన వాటికకు దారి కల్పించకపోవడం అన్యాయమ న్నారు. తాము స్వయంగా ఖర్చు చేసి నిర్మిం చుకున్న సీసీ రోడ్డును తొలగిస్తామని, నిర్మాణం లో భాగమైన వారిపై కేసులు నమోదు చేస్తా మని బెదిరించడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్మశాన దారి స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తుండటంతో రక్షణ చర్యగా రోడ్డు నిర్మించుకున్నామని తెలిపారు.

ఏళ్ల తరబడి సమస్య పరిష్కారం కోసం పోరా డుతున్నప్పటికీ ఫలితం లేక విసుగు చెందినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి శ్మశాన దారిని ఏర్పాటు చేయా లని, లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రత రం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, వివిధ సంఘాల ప్రతినిధు లు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లి వైటీసీలో 28న జాబ్ మేళా

ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి18:**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 28న చింతపల్లి వైటీసీ సంస్థలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.మండలంలోని చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో పలు రంగాలకు చెందిన ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.అర్హత గల అభ్యర్థులు అవసరమైన పత్రాలతో సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

